నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సైనసైటీస్ సతాయిస్తుందా..**
★నిరంతరం ముక్కు కారడం, తలనొప్పి, తుమ్ములు రావడం, స్వాసాడక పోవడం ఉంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214. NTW-00

**WANTED**

jobs Apply Now!

★Hotel Thousand Pillars లో పని చేయుటకు House Keeping, Supervisor, Front Office Executives, సౌత్ ఇండియన్ డిపార్ట్‌మెంట్‌లో టిఫిన్స్ తయారు చేయుటకు అనుభవం కల్గిన వారు వెంటనే సంప్రదించండి, బాలసముద్రం, హన్మకొండ. సెల్: 9908606941, 9182056622. NTW-27269

★ICICI, HDFC, AXIS, INDUSLND బ్యాంక్స్ క్రెడిట్ కార్డ్స్ సేలింగ్ కోసం ఎక్స్‌పీరియన్స్ & ఫ్రెషర్స్ లేడి టెలికాలర్స్ కావలెను. సాలరీ+ఇన్సెంటివ్స్, జాబ్ లోకేషన్–హన్మకొండ. సెల్: 8886188690. NTW-5678

★Wanted Required office boy for an Educational Consultant at Hanumakonda immediate joining Age limit below 35 years. Contact: 7396988311, 7330831311. NTW-00

★Wanted Salesman/ Helpers for Medical Store, Age : 25 to 30, Location: Hanamkonda Chowrasta, Attractive Salary, Cont: 8008682125. NTW-00

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844. NT-310380

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899. NT-310339

**WANTED REPORTERS**
★Wanted Reporters in Each Mandal all the Districts (Minimum 3 Months Experience Required), immediate appointment @ SWATHI NEWS, Secunderabad. Ph: 7997733373 NT-318380

**కిరాయికి ఇవ్వబడును**
ఇం.నెం. 5-11-1122, హనుమాన్ నగర్ కాలనీ ఆర్చ్ దగ్గరలో ముచ్చర్ల నాగారం చౌరస్తాకు దగ్గరలో హనుమకొండ ఇండిపెండెంట్ ఇల్లు 4 గదులు - ఒక హాలు - కార్ పార్కింగ్, చిన్న ఆఫీసులకు, గోడౌన్లకు, ఒకే కుటుంబానికి అనుకూలం.
Ph: 9000302243

**SHUTTERS FOR RENT**
★నిర్మల మాల్ నందు 12, 13 నెంబర్లు కలిగిన రెండు షటర్లు పొడుగు–20, వెడల్పు–24 గా ఉన్నవి. కిరాయికి ఇవ్వబడును. సంప్రదించండి K.Naveen, 6304966225, 9912819164. NTW-00

**PLOT FOR SALE**
★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183– 300 చ||గ||ల ప్లాట్స్, గ|| 19,999/– బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03. NT-1932

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999. NT-318030

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455. NTW-315008

**BUSINESS OFFER**
★స్వీట్స్ & డ్రైఫ్రూట్స్ డైలీ వ్యాపారం కొరకు 1లక్ష నుండి 5 లక్షల వరకు పెట్టుబడి పెట్టేవారు. సంప్ర : నెలకు 10 వేల నుండి 50వేల వరకు నికర ఆధాయం, పెట్టుబడికి 1 Year లీగల్ అగ్రిమెంట్, జనగాం & HNK, Cell : 8143909459 KMM-00

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# మన దవాఖానలకు జాతీయస్థాయి గుర్తింపు

- ప్రతిపాదనలో మరో నాలుగు సర్కారు దవాఖానలు
- ఉమ్మడి జిల్లాలో జయశంకర్ జిల్లాకే ఎక్కువ
- త్వరలో రానున్న నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ సర్టిఫికెట్
- మూడేళ్ల పాటు అభివృద్ధికి రానున్న నిధులు

## నాలుగు సబ్‌సెంటర్లు, ఆరు పీహెచ్‌సీలకు జాతీయ ఉత్తమ అవార్డులు

జయశంకర్ భూపాలపల్లి, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): పల్లెల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వ దవాఖానలకు జాతీయస్థాయిలో గుర్తింపు లభిస్తోంది. జిల్లాలో నాలుగు హెల్త్ సబ్ సెంటర్లు, ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు జాతీయ ఉత్తమ అవార్డులు లభించాయి. మరో రెండు సబ్‌సెంటర్‌లు, రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రతిపాదనలో ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో ఏ జిల్లాకు రానన్ని జాతీయ అవార్డులు జయశంకర్ జిల్లాకు లభించాయి. గ్రామీణ స్థాయిలో ప్రభుత్వ వైద్యశాలల పటిష్టానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. వైద్య సేవల్లో రాష్ట్రంలో టాప్ 10 స్థానంలో జయశంకర్ జిల్లా నిలిచింది. త్వరలో నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ సర్టిఫికెట్ జారీ కానుంది. దీంతో మూడేండ్ల పాటు ఆస్పత్రుల అభివృద్ధికి, సేవల విస్తరణకు నిధులు మంజూరు కానున్నాయి.

### ఎమ్మెల్యే సహకారం.. కలెక్టర్, డీఎంహెచ్‌వో కృషి

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సహకారం, కలెక్టర్ భవేశ్‌మిశ్రా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరాం కృషితో జిల్లాలోని ప్రభుత్వ దవాఖానలు గాడిలో పడ్డాయి. హెల్త్ సబ్‌సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రక్షాళన చేశారు. జిల్లాలో 13 పీహెచ్‌సీలు, 90 హెల్త్ సబ్‌సెంటర్లు ఉన్నాయి. 90 హెల్త్ సబ్‌సెంటర్లలో 65 వెల్‌నెస్ సెంటర్లుగా మార్చారు. ఇందులో ఒక వైద్యుడు, ఇద్దరు ఏఎన్ఎంలు, నలుగురు ఆశా కార్యకర్తలు సేవలు అందిస్తారు. ప్రసూతి, పిల్లల ఆరోగ్య సేవలు, టీబీ, బీపీ, డయాబెటీస్ తదితర వ్యాధులకు సేవలు అందిస్తారు. అవసరమైన వారిని జిల్లా ఆస్పత్రికి రెఫర్ చేస్తారు. జిల్లాలోని పీహెచ్‌సీల్లోనూ పూర్తిస్థాయి వైద్య సౌకర్యాలను కల్పించి ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నారు. ప్రతి పీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బందిని నియమించడంతోపాటు అన్ని రకాల పరీక్షలు చేసి మందులు అందజేస్తున్నారు. కాగా ఇటీవల జిల్లాలోని గ్రామీణ ప్రాంత ప్రాథమిక ఆరోగ్య, పల్లె దవాఖానలను జాతీయ వైద్య బృందం సందర్శించి, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించింది. ప్రజలకు అందుతున్న సేవలు, పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాలు, మందుల నిల్వలు, రికార్డుల నిర్వహణ, ఆరోగ్య కార్యక్రమాల అమలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై ఆరా తీసింది. ఈ బృందం అందించిన నివేదికల ఆధారంగా జాతీయ వైద్య, ఆరోగ్యశాఖ ఉత్తమ దవాఖానలను ఎంపిక చేసింది.

### సబ్‌సెంటర్లు, పీహెచ్‌సీలకు గుర్తింపు

జిల్లాలోని నాలుగు హెల్త్ సబ్‌సెంటర్లు, ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయి. భూపాలపల్లి, గణపురం, కాటారం, మహాముత్తారం, ఆజంనగర్, మొగుళ్లపల్లి పీహెచ్‌సీలకు జాతీయ స్థాయి అవార్డులు దక్కాయి. వెలిశాల, అంబట్‌పల్లి పీహెచ్‌సీలకు ప్రతిపాదనలు పంపారు. బయ్యారం, ములుగుపల్లి, గొల్లబుద్ధారం, జంగేడులో వెల్‌నెస్ సెంటర్లుగా మారిన హెల్త్ సబ్‌సెంటర్లు జాతీయ అవార్డుకు ఎంపికయ్యాయి. గిద్దెముత్తారం, మీనాజిపేట సబ్‌సెంటర్లకు ప్రతిపాదనలు పంపారు. కేంద్ర బృందం త్వరలోనే జిల్లాలో పర్యటించి ప్రతిపాదిత దవాఖానలను పరిశీలించనుంది. ఈక్రమంలో మరిన్ని దవాఖానలకు జాతీయస్థాయి గుర్తింపు రానుంది. జాతీయ స్థాయి గుర్తింపు పొందిన దవాఖానలకు త్వరలో నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్స్ సర్టిఫికెట్ జారీ కానుంది. దీంతో కేంద్ర ప్రభుత్వం నుంచి ఆస్పత్రుల అభివృద్ధి, సేవల విస్తరణకు ఏటా రూ.2లక్షల చొప్పున మూడేండ్ల పాటు నిధులు మంజూరు కానున్నాయి.

### రాష్ట్రంలోనే జిల్లా టాప్ 10



జిల్లాలోని సబ్‌సెంటర్, ఆరోగ్య కేంద్రాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాం. వెల్‌నెస్ సెంటర్లలో వైద్యులు, సిబ్బందిని నియమించడంతో 75శాతం డెలివరీలు ప్రభుత్వ దవాఖానల్లోనే జరుగుతున్నాయి. 4సబ్‌సెంటర్లు, 6 పీహెచ్‌సీలకు జాతీయస్థాయి అవార్డులు వచ్చాయి. త్వరలో మరికొన్ని జాతీయ అవార్డులు రాబోతున్నాయి. వైద్య సేవల్లో జిల్లా రాష్ట్రంలో టాప్ 10లో నిలిచింది.

*– డాక్టర్ శ్రీరాం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జయశంకర్ భూపాలపల్లి*

# తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- సీఎం కేసీఆర్ సారథ్యంలో ప్రగతిలో దూసుకెళ్తున్న రాష్ట్రం
- మంథని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు
- ఆరో రోజు మహదేవపూర్ మండలంలో కొనసాగిన ప్రజా ఆశీర్వాద పాదయాత్ర

మహదేవపూర్, సెప్టెంబర్ 30: తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని, సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతోందని మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. శనివారం మండలంలోని అంబట్‌పల్లిలో ప్రారంభమైన ప్రజా ఆశీర్వాద పాదయాత్ర మండల పరిధిలోని సూరారం, బెగ్లూర్, ఎల్కేశ్వరం, బొమ్మాపూర్, మహదేవపూర్, కుదురుపలి, ఎడపల్లి మీదుగా జయశంకర్ భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు రాకేశ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కొనసాగించారు. వ్యవసాయ కూలీలు, ప్రజలను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అంబట్‌పల్లి ప్రధాన కూడలిలో బీఆర్ఎస్ జెండాను పుట్ట మధు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నియోజకవర్గ ప్రజల కష్టాలను ఏనాడూ పట్టించుకోలేదన్నారు. ప్రజలకు ఏమీ చేయని కాంగ్రెస్ పార్టీ, ఏమీ చేయని కుటుంబం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కుటుంబమని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమన్నారు. 40 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో జరగని అభివృద్ధి బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే చేసి చూపిందన్నారు. కాంగ్రెస్ హయాంలో నిరుపేదల ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను కాంగ్రెస్ నాయకులే మాయం చేసి పేదల పొట్ట కొట్టార గుర్తుచేశారు. ఎమ్మెల్యే కుటుంబం సాఫ్ట్‌వేర్ రంగంలో ఉండి కూడా 40 ఏండ్లుగా యువత కోసం ఈ ప్రాంతంలో మహదేవపూర్, కాటారంలో ఒక్క సాఫ్ట్‌వేర్ కంపెనీ కూడా ఏర్పాటు చేయలేన్నారు. శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ పార్టీ అనుచరులతో సోషల్ మీడియాలో తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజలు నమ్మొద్దన్నారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మితే చీకట్లే మిగులుతాయని తెలిపారు. నియోజకవర్గంలో పేదల బతుకులు మారాలంటే కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల్లో తన కుటుంబం మమేకం అవుతూ, ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్నట్లు తెలిపారు. తన తల్లి పేర నెలకొల్పిన పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఎంతో మంది నిరుపేదల ఆకలి తీర్చానన్నారు. ట్రస్ట్ ద్వారా జూనియర్, డిగ్రీ విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం పెట్టించానని, నిరుపేద జంటలకు వివాహం చేశామన్నారు. 8మంది నిరుపేలను పై చదువుల కోసం అమెరికా పంపినట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యే గెలిస్తే నిరుపేద జంటలకు సామూహిక వివాహాలు జరిపిస్తానని, హైదరాబాద్‌కు ఉన్నత చదువు కోసం వెళ్లే విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేయడంతోపాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతానని హామీ ఇచ్చారు. కాళేశ్వర ముక్తీశ్వర ఆలయ చైర్మన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రావు, కాటారం ఏఎంసీ చైర్‌పర్సన్ పెండ్యాల మమతా మనోహర్, సర్పంచ్‌లు శ్రీపతిబాపు, నాగుల లక్ష్మారెడ్డి, వసంత, ఓడేటి పద్మా రవీందర్‌రెడ్డి, మల్లక్క, ఎంపీటీసీలు రెవెళ్లి మమతా నాగరాజు, జయశ్రీ, చల్లా పద్మా ఓదెలు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బండం లక్ష్మారెడ్డి, ఆలయ డైరెక్టర్‌లు సిద్ధాంతి భానుప్రకాశ్, కలికోట దేవేందర్, కుంభం పద్మ, ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్, మంథని డివిజన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, మండల అధ్యక్షురాలు ఓడేటి స్వప్నామల్లారెడ్డి, కాళేశ్వర ఆలయ మాజీ చైర్మన్ వెంకటస్వామి, వార్డు సభ్యులు కడార్ల శంకర్, ఎస్సీ సెల్ ,బీసీ సెల్ అధ్యక్షురాలు వేమునూరి జక్కయ్య, కారెంగుల బాపు రావు ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్కారీ ప్రకాశ్, కూరతోట శ్రీహరి, తడకల రమేశ్, మండల యూత్ అధ్యక్షుడు అలీం ఖాన్, పట్టణ అధ్యక్షుడు కూరతోట రాకేశ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ గట్టయ్య పాల్గొన్నారు.



పుట్ట మధు, శ్రీహర్షిణీ రాకేశ్‌ను శాలువా కప్పి సన్మానిస్తున్న యువకులు

### బీఆర్ఎస్‌లో చేరికలు

మండలంలోని సూరారం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నీలారపు శ్రీధర్, సూదుల మధూకర్, నాలం మనోజ్, బీసుల మల్లేశ్, ముళ్ల రాజు, మేకల రాజు, పోలం లక్ష్మణ్, సుల్తాన్ సందీప్‌తో పాటు సుమారు 10 మంది, మండల కేంద్రంలో సుమారు 50 మంది మహదేవపూర్ సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి పుట్ట మధు బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బెగ్లూర్‌లో 20 మంది బీఆర్ఎస్‌లో చేరారు.